
ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 302 మంగళవారం 29-10-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్28:** తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్ద న్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాప రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది...

### గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ



**వదోధర,అక్టోబర్ 28:** ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాఠీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడు తుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ


**రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి**
**నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి**
**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు**



**తొలి సమయం, హైదరాబాద్** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలను పరిశీలిస్తే.. టి.కె.శ్రీదేవి – పురపాలక శాఖ డైరెక్టర్, మంద మకరందు – సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్.కె. హనుమంతులు – పర్యాటకశాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ సంచాలకులుగా జెడ్.కె. హనుమంతులకు అదనపు బాధ్యతలు, శశాంక– రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్, ఎస్.హరీశ్ – ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్, హరీశ్‌కు విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, వినయ్‌కృష్ణారెడ్డి – ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ – వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు, కె. చంద్రశేఖర్‌రెడ్డి – డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్. దిలీప్‌కుమార్ – నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోని బాలదేవి – క్రీడాశాఖ సంచాలకులు (అదనపు బాధ్యతలు) కొర్రా లక్ష్మి – రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

## తాజ్ హెూటల్‌కు బాంబు బెదిరింపు

**పోలీసులకు సమాచారం ఇచ్చిన హెూటల్ యాజమాన్యం**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** విమానాలకు బాంబు బెదిరింపులతో ఇప్పటికే ఆందోళన నెలకొనగా, తాజాగా హెూటళ్లకు కూడా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతున్నది. ఆదివారం తిరుపతి, రాజ్‌కోట్, కోల్‌కతా, లక్నోలోని ప్రముఖ హెూటళ్లకు ఈ-మెయిళ్ల ద్వారా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా లక్నోలోని ఓ ఫైవ్ స్టార్ హెూటల్‌కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. హజ్రత్‌గంజ్ ప్రాంతంలో ఉన్న తాజ్ హెటల్‌కు సోమవారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు హెూటల్ ఆవరణలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.

## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

**11 నెలల పాలనలో అన్నీ మోసలే**
**నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు**
**ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్యింది**
**ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది**
**రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు**



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్28:** రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటి గా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజా పాలన తొలగిపోయి. కాంగ్రెస్ పార్టీ వికృత రూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా మని మాయమాటలు చెప్పి నట్టేట ము ంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతి పై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీ కోణంలో ఆలోచించి కొనసాగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. ప్రభుత్వం మొద్దు

## నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత...

**అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు**
**చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత**
**అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్ 28:** నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు.

## కాళేశ్వరం డిపిఆర్‌కు కెసిఆర్ ఆమోదం

**విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి**

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్28:** కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి

### ఉగ్రవాది హతం




**శ్రీనగర్, అక్టోబర్ 28 :** జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

**జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ**

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్28:** జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరపున ఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.దకాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.



స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ. ముఖ్యంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన పార్టీల్లో వర్గ పోరు మొదలైంది. పార్టీని జేబులో ఉంచుకొనడం కోసం రెండు పార్టీలోనూ కొత్త పాత శ్రేణులమధ్య లొల్లి షురూ అయింది..బాహిబాహి కి దిగుతున్నారు కాంగ్రెసులో అది కాస్తశృతి మించి బజారు కెక్కుతోందిలిక్యారెక్టర్ నిబద్ధత లేకున్నా, ఉత్త చోర్ అయినా పర్వాలేదు పైసలు ఉంటే నేనే నాయకున్ని అనే ధోరణి బలపడుతోంది, పైసల తో కృత్రిమ, పైడ్ గుంపుల తో పార్టీల్లో చిచ్చులు పెడుతున్నారు జనాన్ని గజిబిజి గందరగోళానికి గురి చేస్తున్నారు. కష్టపడి పార్టీని పట్టుకొని ఉన్నోళ్లను పరేషాన్ చేస్తున్నారు

## ఉల్టాచోర్ అయినా పర్వాలేదు డబ్బులు ఉంటే లీడర్!

## డబ్బులతో చక్రం తిప్పుతున్న జంపింగ్‌లు

# అన్ని పార్టీల్లో అదే లొల్లి

**తొలిసమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ అక్టోబర్ 28:** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ముఖ్యంగా కాంగ్రెస్ బిజెపి పార్టీలో వర్గ పోరు వేడెక్కుతుంది. పార్టీని జేబులో ఉంచుకోవడం కోసం రెండు పార్టీల్లోనూ కొత్త పాత శ్రేణుల్లోనూ లొల్లి షురూ అయింది బాహి బాహికి దిగుతున్నారు కాంగ్రెస్ లో అది కాస్త శృతి మించి బజారుకెక్కింది. నాయకునికి నిలకడ, క్యారెక్టర్ నిబద్ధత,లేకున్నా పర్వాలేదు ఉత్త చోర్ అయినా పర్వాలేదు , పార్టీ నాదే అనే ధోరణి రోజురోజుకు బలోపేతం అవుతుంది పైసలను ఎర వేసి కృత్రిమ పెయిడ్ గుంపులను సృష్టిస్తున్నారు లిపార్టీల్లో చిచ్చులు పెడుతున్నారు జనాన్ని గ్రామాలను గజిబిజి గందరగోళానికి గురి చేస్తున్నారు కష్టపడి పార్టీ జెండాలు మోసిన వాళ్ళ నోట్లో మట్టి పెల్లలు కొడుతున్నారు తెలంగాణ రాష్ట్ర సాధన జరిగాక, బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసింది.. గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అప్పట్లో బలహీనపరుచుకొని లొంగదీసుకుంది. పొలిటికల్ కెరీర్ ని కాపాడుకోవడం కోసం మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ క్యాడర్ నంతా నట్టేట ముంచి.. కొంతమంది అనునయులతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు..ఆ ఘనులు బిఆర్ఎస్ లో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజకీయంగా ఆర్థికంగా తరాలకు సరిపోను సంపాదించుకున్నారు.. ఒంటరిగా వదిలేసిన కాంగ్రెస్ పార్టీని.. కొంతమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను వదల్లేదు.. భుజాన మోసారు . మూలుగుతూనే కొనసాగారు. ఏదో ఒక రోజు మా రోజులు రాకపోతాయా అనే ఆశావాద దృక్పథంతో కాంగ్రెస్ ప్రతికూల పరిస్థితుల్లో నిలదొక్కుకొని నిలబడ్డారు. పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన విధానం నచ్చని జనం పార్టీలకతీతంగా, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు.. ప్రతిపక్షంగా కాంగ్రెస్ శ్రేణులు టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా బరిగీసి నిలిచిన నేపథ్యం కూడా చాలా తక్కువగానే ఉన్నది అనే విమర్శలు ఉన్నాయి.. కాలం కలిసి వచ్చింది కాంగ్రెస్ గెలిచింది.నాది అంటే నాది కాంగ్రెస్ అనే లొల్లి మొదలు అయ్యింది


**కాంగ్రెస్‌లో ఎందుకు లొల్లి...**

చీమలు పెట్టిన పుట్టలో పాములు జొరబడ్డట్టు గా.. కష్ట కాలాల్లో కాంగ్రెస్ జెండాలు మోసిన కార్యకర్తలను నాయకులనే బలోపేతం చేసుకోవడానికి బదులు.. జంపింగ్ జపంగ్ లకే..ఎక్కడో కాంగ్రెస్ లో పట్టు దొరుకుతోంది అనే అనుమానాలకు గురైన కాంగ్రెస్ శ్రేణుల్లో గుబులు మొదలైంది.. టిఆర్ఎస్ లో అధికారం మంటగాగిన అతి తెలివైన నాయకులకు జేబుల నిండా డబ్బులు ఉన్నాయి.. పాపం కాంగ్రెస్ వాళ్ళ కాడ డబ్బులు లేవు, కాబట్టి డబ్బులు ఉన్న నాయకుల కోసం మళ్లీ కాంగ్రెస్ ప్రయత్నం చేస్తే.. పార్టీని పట్టుకొని ఉన్న పాత క్యాడర్ డైలామాలో పడుతుంది. ఇదే సందర్భం ఇప్పుడు రాష్ట్రంలో అంతటా నెలకు ఉన్నది అనే చర్చలు కొనసాగుతున్నాయి..

**నెల్లి కుదురు, బయ్యారం కాంగ్రెస్ పరిస్థితి..**

నెల్లికుదురు లో ఒకే సామజిక వర్గానికి చెందిన ఇద్దరి వ్యక్తుల మధ్య కాంగ్రెస్ పార్టీలో పంచాయితీ మీడియా వేదికగా భలే రక్తి కట్టించింది.. వీరిద్దరిలో ఒకాయన మా నాయన కాంగ్రెస్ మా కుటుంబమంతా కాంగ్రెస్సే అంటూ.. కాంగ్రెస్ లో ఓ గుంపును వెంటేసుకొని. గోడు వెళ్ళబుచ్చుతున్నారు..అదే మండలం లోని ఇంకో రెడ్డి సాబ్.. అసలైన కాంగ్రెస్ ను నేనే అంటూ అయిసా పైసా చెప్పుక వస్తున్నారు.. ఈ రెడ్డి సాబ్ పక్కా కాంగ్రెస్ కు హ్యాండ్ ఇచ్చి బ్రహ్మాండంగా బీఆర్ఎస్ లో ఈత కొట్టాడు.,దర్జాగా కాంట్రాక్టు పనులు చేసుకున్నారు ఎక్కడ కూర్చుంటేమిటి వడ్డించేవాడు మనవాడైతే చాలును అన్నట్లుగా.. గెలిచిన కాంగ్రెస్ లో మళ్లీ ఏమాత్రం నైతికత ఎగ్గులేకుండా కర్చీఫ్ వేస్తున్నాడు నెల్లికుదురు మండల కాంగ్రెస్ లో అగ్గిరాజేశాడు...ఈయన గారి గురించి నెక్స్ట్ ఎపిసోడ్ లో సమగ్రంగా చర్చించుకుందాం!..

బయ్యారం కాంగ్రెసులో... పాపం బయ్యారం కాంగ్రెస్ పరిస్థితి విచిత్రంగా ఉన్నది.. నాలుగు పైసలు పెట్టేవాడు నాలుగు పైసలు తీసుకునేవాడే నాయకుడు అన్నట్లుగా కాంగ్రెస్ పరిస్థితి ఉన్నది.. గతంలో బిఆర్ఎస్ పార్టీలో మండలంలో బలమైన నాయకుడిగా కొనసాగారు, మొత్తం కాంగ్రెస్ క్యాడర్ నంత బిఆర్ఎస్ సముద్రంలో ముంచాడు. టిఆర్ఎస్ పాలనలో. ఈయన గారు చెయ్యను పుణ్యమే లేదు. కాంగ్రెస్ శరీరం టిఆర్ఎస్ ఆత్మను ఉంచినట్లుగా ఈయన కొనసాగుతున్నారు..ఇతగాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్సేను శ్రేణులు పదేళ్లు ధర్నాలు రాస్తారోకోలు చేశారు.. కాంగ్రెస్ ను గజిబిజి చేసిన రాజకీయ నైపుణ్యం గల మోనార్కుగా పేరుపొందాడు.. పదేళ్లు బిఆర్ఎస్ పార్టీలో నాలుగు రాళ్లు వెనకేసుకున్న కృతజ్ఞత భావంతో కనీసం ప్రతిపక్ష పాత్ర వహించాలి అనే సోయి మరిచాడు టిఆర్ఎస్ సొమ్ము తిన్న పాపానికైనా ఆ పార్టీ జెండా పట్టుకుని ఉండడానికి బదులు.. మళ్లీ తిరిగి కాంగ్రెస్ లో కర్చీప్ వేశాడు.. కాంగ్రెస్ క్యాడర్ ను అయోమయం గందరగోళం చేస్తున్నాడు.




**ఇది కాంగ్రెస్ పరిస్థితి...**

జిల్లాలో బీజేపీ పరిస్థితి... ఎక్కడో 15000, 20,000 కు పరిమితమైన ఓటు బ్యాంకు, జిల్లాలో బిజెపికి లక్ష 30 వేల ఓటు బ్యాంకు ప్రొది కబడ్డాది.. పాత కొత్త క్యాడర్ల మధ్యన పదవుల కొట్లాట తారస్థాయికి చేరింది.. పార్టీని జీవసంస్థగా ఉంచుకోవడం కోసం ఒక గ్రూపు.. భావజాలపరమైన పునాది కార్యకర్తల గుంపు ఒకవైపు.. క్షీరసాగర మధనం చేస్తున్నారు.. లక్ష 30 వేల ఓట్లు వేసిన ప్రజల తరఫున మాట్లాడడానికి, ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్ష వహించడానికి లేని ఇంట్రెస్ట్ అంతా పదవుల కోసమే కేటాయిస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు కోసం ఎక్కడ గలమెత్తిన సందర్భాలు రెండు గ్రూపుల్లోను ముఖ్యమైనవి.. అన్యాక్రాంతమైతున్న భూములు.. ఫేక్ రిజిస్ట్రేషన్లు, సంక్షేమ పథకాల అమరుతీరులో అధికారుల అవినీతిని బట్టబయలు చేస్తామనే సోయి ఎవరికీ లేదు.. కేవలం ఎన్నికలు రాగానే.. చెరువు నిండగానే కప్పలు వచ్చినట్లుగా బిజెపి జెండాలను పెయిడ్ కార్యకర్తలతో భుజాన మోపిస్తారు అనే అపవాదు ఓవర్గము పైన బలంగా ఉన్నది, ఆ వర్గం ధ్యాసంతా పార్టీ ఫండ్ పైన్నే ఉంటోంది అనే అపవాది కూడా కొనసాగుతుంది, ఎన్నికల్లో వచ్చిన ఫండ్ ను సమన్యాయంగా పంపిణీ చేయకుండా.. జంపింగ్ జపాంగుల అనునాయులకే అందుతోంది అనే విమర్శలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోనూ బిజెపి పార్టీలోనూ ఎవరిని గెలిపించాలన్న, ఓడించాలన్నా బిజెపిలోని ఆ వర్గము అదే వ్యూహరచనలో కొనసాగుతోందనే బలమైన టాకు కూడా కొనసాగుతుంది.. బిజెపిలోనూ కాంగ్రెస్ లోనూ కొత్త పాతల మధ్య నెలకొన్న ఈ రాజకీయ సమీకరణాలనుండి ప్రజలు నిమిత్తమాత్రులుగా గమనిస్తున్నారు అనుకోవడం పొరపాటే! వాళ్లకు ఉండే ఎజెండా వాళ్లకు ఉన్నది,

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

**- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ**

**- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి - తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్28:** జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబం ధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తు న్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన సంబురం



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 28:**
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సంబరాలు కురవిలో ఘనంగా జరిగాయి. మరిపెడ క్రాస్ రోడ్ లో జరిగిన ఈ సంబరంలో కేక్ కట్ చేసి ప్రజలకు పంచారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కొరివి పట్టణ అధ్యక్షులు ఎం రాజేందర్ కుమార్ తులసి ఆ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగన్న కొరివి గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస చిన్నం గణేష్ మాజీ సర్పంచ్ తుకారాం నాయక్ మూడు సీను నాయక్ బాదావత్ రాంజీ భూక్య బాధావత్ భగవత్ లింగ బోడ సీతారాం మూడు రాజు ఇస్లావత్ రాజు ఇస్లావత్ సేవియా బుడ రాము బుడ బానోత్ చందు బాదా వత్ బన్య భానుదేవా నాగు బాదావత్ ఉపేందర్ బోడ బన్య భాను దేవా భానోత్ రెడ్డి కానుగంటి వీరన్న కామెంట్ల ఆనందం డాడీ డాక్టర్ల శరత్ బోడ శీను ఔషధ వ్యాపారి రాము, బాలాజీ బాధ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

## నేటి తరం ప్రభుత్వ టీచర్లకు ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ టీచర్ గిద్దె శృతి



**తొలి సమయం మహబూబాబాద్ 28:**
సహజంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు స్కూల్లో చదివిస్తూ వారు మాత్రం ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఉంటారు.. ప్రభుత్వ బడి పై విశ్వసనీయత లేని పరిస్థితుల్లోనే వారి పిల్లలను ప్రైవేట్ స్కూళ్ల లో చేర్పిస్తారు అనే అభిప్రాయాలు బలంగా కొనసాగుతున్న ఈ రోజుల్లో.... ప్రభుత్వ బడులపై మరింత విశ్వసనీయతను పెంచే పనికి పోనుకున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గిద్దె శృతి వివరాల్లోకెళ్తే..2024 డీఎస్సీ ద్వారా ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణ పెల్లిలో గిద్దె శృతి విధుల్లో చేరారు.. ఆమె పాఠాలు చెబుతున్న బడిలోనే తనకు కుమారుడు అభినవ్ ను చేర్పించి నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు దారావత్ బద్రు మాట్లాడుతూ తను పిల్లలకు బోధించే చదువుపై పూర్తి విశ్వాసంతో ఉండడం వలన తన బాబుని అదే స్కూల్లో చేర్పించడం వలన మనం అర్థం చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులు చెప్పే బడిలోనే పిల్లలను చేర్పించడం వలన ప్రభుత్వ బడులు బలేపేతం అవుతాయని అన్నారు.. ఇదే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు వారి సంతతిని ప్రభుత్వ బళ్లలోనే చేర్పిస్తే రానున్న రోజుల్లో విద్య ప్రైవేటీకరణను తగ్గించవచ్చును అన్నారు. తల్లిదండ్రులు వాస్తవాలను ఆలోచించకుండా ప్రైవేట్ స్కూళ్లలో తమ పిల్లలను చేర్పించడం వల్ల మోయలేని ఫీజుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ బడులు చేర్పించడం వలన పిల్లల భవిష్యత్తు మెరుగవుతుంది అనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాచకొండ ఉపేందర్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి మౌనిక మాడిశెట్టి సూర్యప్రకాష్ జి పవన్ రాజ్, బి కృష్ణమూర్తి బానోత్ శంకర్ పాల్గొన్నారు.

## మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక



**తొలి సమయం డిస్క్ హైదరాబాద్ అక్టోబర్ 28:**
మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా జరిగింది ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో పాటుగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు

## వైసీపీ హయాంలో భారీ స్కాం

**జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్**

**విశాఖ, అక్టోబర్ 28:** వైసీపీ హాయంలో ఎక్సైజ్ శాఖలో కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ఎక్సైజ్ డిపార్టుమెంట్‌నే లేపేసారని, ఆ డిపార్ట్‌మెంట్ లేకుండా చేసిన వ్యక్తి జగన్ అని జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. మద్యంలో వైసీపీ నేతలు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తే... మిథున్ రెడ్డి అండ్ కో బాగోతాలు బయట పడతాయన్నారు. లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి, కసిరెడ్డి పాత్ర ఉందన్నారు. మద్యం షాపులో కూడా వైసీపీ నేతలు భారీగా దోచుకున్నారని, ఔట్ సౌర్స్ విభాగం ఏర్పాటు చేసి కొట్ల రూపాయలు కొల్లగట్టారని ధ్వజమెత్తారు. రాజ్ కసిరెడ్డి అనే బీనామీని విచారణ చేస్తే కొన్ని కోట్ల రూపాయల సొమ్ము బయట పడుతుందన్నారు. ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్రకు ఫిర్యాదు చేస్తానన్నారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నవారు ఒక్కరు కూడా ఆ పార్టీలో లేరని, జగన్‌ను నమ్ముకుని ఉన్న వాళ్ళ రోడ్డు పడ్డారని.. అందుకు తానే ఉదాహరణ అని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. జగన్ మాటల్లో గుడ్ అనే పదం లేదని, మద్యపానం నిషేధం అమలు చేయలేదని.. పోలవరం కట్టలేదని.. ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే వ్యతిరేకత వచ్చిందా..జగన్ అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పాలన అద్భుతంగా ఉందని.. బుద్ధి ఉండే మాట్లాడుతున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ది ప్లాస్టిక్ నవ్వు అని... అన్న జగన్‌పై వైఎస్ షర్మిల చెప్పినవన్నీ నిజాలే అన్నారు. జగన్ చెప్పినట్లే ఎంపీ విజయసాయి రెడ్డి, ఎస్‌వి సుబ్బ రెడ్డి మాట్లాడుతున్నారని, వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఎంతోమంది... వైసీపీని వీడడానికి రెడీగా ఉన్నారని, ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గేట్లు ఎత్తేస్తే.. వైసీపీలో జగన్ తప్ప అందరూ వచ్చేస్తారని అన్నారు. ఏయూ మాజీ విసీ ప్రసాద్ రెడ్డి ఒక దుర్మార్గుడని.. ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించార్నే. ప్రసాద్ రెడ్డి విషయంలో చట్టం తన పని చేసుకుంటుందని జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

**పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ**





**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 28:** రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు, మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ.. అన్ని మేనేజ్ మెంట్ లోని ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలన్నింటిని పి ఆర్ టి యు పరిష్కరిస్తుందని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో మంచి ఫిట్మెంట్ తో కూడిన పి ఆర్ సి రావడానికి ,కేజీబీవీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ రావడానికి పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలో నూతన టైం టేబుల్ వల్ల ఏర్పడిన సమస్య ,డైట్ చార్జీల ,కాస్మోటిక్ చార్జీల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, 010 ద్వారా వేతనాలు, ఇప్పిస్తుందని ఆయన అన్నారు, ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఈ ప్రాంత వాసి అయినటువంటి పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించలి అని పిలుపు నిచ్చారు, అదేవిదంగా పి ఆర్ టి యు వ్యవస్థాపకులైన శ్యామల యాదగిరి పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలన్నారు ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గవర్నమెంటు మెడికల్ కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ,మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ లలో, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బి.గీత , కళ్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హల్య నాయక్, కళ్లెం లక్ష్మారెడ్డి, మండల బాధ్యులు భూక్యా రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత ,మండల బాధ్యులు నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వరద పైసలకు కన్నం

**- అసలు బాధిత రైతులకు హ్యాండ్**

**- ఫేక్ రైతులుకు డబ్బులు పడితే చెరిసగం అనే ఒప్పందం తో అక్రమానికి పాల్పడ్డ పైరవిదారు..**



**తొలి సమయం క్రైమ్ మహబూబాబాద్ అక్టోబర్ 28:** ఇటీవల వరద బీభత్సం మానుకోట ను ఊళ్ళకు ఊళ్ళనే ముంచేసింది.. అనేక ఇల్లు నీట మునిగాయి.. అనేకమంది మృత్యువాత పడ్డ సంఘటన కూడా చోటుచేసింది.. రైతులకు కొంతమందికి కన్నీరు మిగిలింది మరి కొంతమందికి కాసుల పంట అయింది.. ఆకేరు కు ఇరుపక్కల ఇసుకమేటలు ఇసుక మాఫియాకు కాసుల పంట అయ్యింది,వరద బాధితులకు ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం నేరుగా నష్టపోయిన రైతులకే దక్కాల్సిన పైసలు ఫేక్ రైతులకు పడుతున్నాయి కోళ్ల ఫారాలకు, గుట్టలకు, అసలు భూమి లేని రైతుల పేరున డబ్బులు పడ్డ దారుణ సంఘటన చోటు చేసికున్నది.. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ మండలంలోని అనంతారం గ్రామంలోని వరద బాధితులు గ్రీవెన్స్ లో తెలిపిన వివరాల ప్రకారం.. బత్తుల అంజయ్యకు కోళ్ల ఫారం కలదు ఇతనికి 30 వేల రూపాయలు పడ్డాయి,గార్లపాటి మంగమ్మ కు భూమి లేదు కానీ 17,000 పడ్డాయి, బానోత్ బాబు అనే అతనికి ఉన్నది 30 గుంటలు కానీ వరద నష్టం రెండు ఎకరాలు అని నమోదు చేశారు. చెప్పుకుంటూ పోతే.. అనేక మంది కూడ ఫేక్ సమాచారం నమోదు చేసినట్లు తెలుస్తోంది.. వాస్తవంగా అనంతారం లో నష్టం జరిగింది సుమారు 10ఎకురాలు మాత్రమే ఉంటుంది, కానీ నమోదు అయ్యింది భారీగానే జరిగినట్లు, భారీ గానే వరుద డబ్బులు పక్కదోవ పట్టినట్లు,సమాచారం ఇస్తున్నారు..పంతంగి సురేష్ కు అర ఎకురం ఉంటుంది కానీ అతనికి పంట నష్టం డబ్బులు రాలేదు..గ్రామం పేరున పంట నష్టం పేరున అక్రమార్కుల జేబులు నిండాయి అనే ఆరోపణలు గ్రీవెన్స్ లో కంప్లైంట్ చేసారు, పైరవి చేసిన పెద్ద మనిషి ఫేక్ రైతుల పేరున వచ్చిన డబ్బులు ఫేక్ రైతుకు సగం ఆయనకు సగం అనే ఒప్పందం తోనే.. ఈ అక్రమ తాతంగం జరిగినట్లు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.అనేక మంది ఫేక్ రైతులకు డబ్బులు పడినా పర్వాలేదు కానీ ఒక్క అసలు బాధిత రైతుకు పరిహారం రాక పోవడం అన్యాయం. వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి : నివేదిక తయారు చేస్తున్న సమయం లో సకాలంలో ఎవరూ ముందుకు రాలేదు.. వాళ్ళు తెలియజేయ్యలేదు, కనుక వెంటనే సంబందించిన అధికారులు అనంతారం గ్రామ నిజమైన వరద బాధితరైతులకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

**- స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు - ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు**

**తొలి సమయంహైదరాబాద్,అక్టోబర్28:** దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెలిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కస్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఃఎ÷ూ) హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది.హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి.

## 'గగన్‌యాన్' మిషన్‌పై

# ఇస్రో కీలక అప్‌డేట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది.

## ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో

# మంత్రి లోకేశ్ బిజీబిజీ

**టెస్లా సీఎఫ్‌ఓతో భేటీ.. పెట్టుబడులపై సుదీర్ఘ చర్చ**

**అమరావతి, అక్టోబర్ 28:** పెట్టుబడల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన సాగుతోంది. అమెరికాలోని ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులపై వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలతో నిమగ్నమయ్యారు లోకేష్. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావాలన్న లక్ష్యంతో లోకేష్ టూర్ కొనసాగుతోంది. టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్.. టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారు. ఈవీ రంగానికి అనంతపురం అనుకూలమైన ప్రదేశం పెట్టుబడులు పెట్టండి అంటూ టెస్లా కంపెనీని కోరారు. స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని చెప్పారు. దీనిపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజా సానుకూలంగా స్పందించారు. అలాగే రాస్ పెరోట్ జూనియర్‌తో ఏపీ మంత్రి భేటీ అయ్యారు. ఆపై డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తోనూ మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. కాగా.. టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం లోకేష్ ఆస్టిన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో మంత్రికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేషల్ మీడియాతో మాట్లాడిన ఆయన.. టెస్లా కంపెనీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చే కృషి కొనసాగుతుందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు. ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానం వల్ల ఏపీకి రావడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని లోకేష్ వెల్లడించారు.

## అవినీతి సొమ్ము పంచుకోవడంలో

# అన్నచెల్లెల మధ్య విభేదాలు

**ఇందులో సీఎం చంద్రబాబుకు ఏంటీ సంబంధం**

**టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు**

**గుంటూరు, అక్టోబర్ 28 :** అవినీతి సొమ్మును పంచుకోవటంలో అన్నా చెల్లెలు మధ్య వచ్చిన విభేదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏం సంభంధమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ నేరస్తుడు చార్లెస్ శోభరాజ్‌కు ఏ మాత్రం తీసిపోని జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి నేరమయ జీవితం ముగింపు కూడా అలానే ఉండబోతుందన్నారు. లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టినందుకే 16 నెలలు జైల్లో జంటగా చిప్పకూడు తిన్న సంగతి జగన్ రెడ్డి, సాయిరెడ్డి మర్చిపోకూడదని కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కాగా ఆస్తుల మీద ప్రేమతో రక్త సంబంధాన్ని, అనుబంధాలను మరిచిపోయారని తన సోదరుడు వైఎస్ జగన్‌పై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పరిష్కరించుకోవాల్సిన కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకు వచ్చారని ఆగ్రహించారు. అది చాలదన్నట్లుగా ఇప్పుడు కోర్టు వరకూ తీసుకువెళ్లారని విమర్శించారు. ఆస్తులు ఇచ్చేది లేదంటూ లేఖ రాయడంతోపాటు, తల్లిపైనా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్టీ)లో జగన్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన సోదరి షర్మిల గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 'కుటుంబ కలహాలు మామూలే' అని జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "కుటుంబాల్లో గొడవలు సాధారణమే అని జగన్ చెబుతున్నారు. కుటుంబ కలహాలు సామాన్యమేనంటూ తల్లిని, చెల్లిని కోర్టుకెందుకు ఈడ్చారు. ఇది సామాన్యమైన విషయం కాదు జగన్ సార్" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన అన్న జగన్మోహన్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ విరుచుకుపడ్డారు. స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషనాగుగా ఆయన్ను అభివర్ణించారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలిపారని.. జగన్ మళ్లీ సీఎం కాకూడదని ఆమె కంకణం కట్టుకున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం చేసిన వ్యాఖ్యలపై ఆమె 'ఎక్స్'లో మండిపడ్డారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి చంద్రబాబే కారణమైతే.. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాడిదలు కాశారా అని ఆయన్ను నిలదీశారు. 'జగన్ ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉండి.. ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వేయలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా' అని ధ్వజమెత్తారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదన్నారు. కాంగ్రెసను ఆయన రెండు సార్లు అధికారంలోకి తీసుకొచ్చారని.. బంగారు బాతును ఎవరూ చంపుకోరని.. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరని స్పష్టం చేశారు. వైఎస్ మరణం తర్వాత చార్జిషీటులో ఆయన పేరు చేర్పించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. 'కేసుల నుంచి బయటపడేందుకు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి (సీనియర్ న్యాయవాది)తో కలసి ఈ కుట్ర చేయలేదా? కుట్ర చేయకపోతే జగన్ సీఎం అయిన వెంటనే అదనపు అడ్వకేట్ జనరల్ పదవి ఆయనకు ఎందుకిచ్చారు' అని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని అన్నారు. 'ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా.. బాబే కనిపిస్తున్నట్లుంది' అని ఎద్దేవాచేశారు.

# వైఎస్ఆర్ హుందాగా బతికారు

**మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి**

**అమరావతి, అక్టోబర్ 28:** వైఎస్సార్ కుటుంబంలో ఆస్తి పంచాయితీ కొనసాగుతోంది. మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆస్తుల పంపకాలకు సంబంధించి ఒకరిపై ఒకరు లేఖస్త్రాలు సంధిస్తూ విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆస్తుల పంచాయతీపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 40 ఏళ్ళ రాజకీయాల్లో ఎంతో హుందాగా వ్యవహరించారని.. ఇప్పుడు షర్మిల, జగన్ వైఎస్ రాజశేఖరరెడ్డిని బజారుకీడుస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

**సెయిన్ ప్రధానితో రోడ్ షో**

**లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ**

**గాంధీనగర్, అక్టోబర్ 28:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు.

## వృద్ధులకు గర్భిణీలకు పండ్లు పంపిణీ

**తొలి సమయం అశ్వరావుపేట ఆర్సి అక్టోబర్ 28**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంఖమ్మం జిల్లా ముద్దు బిడ్డా తెలంగా ణ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగు లేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సం దర్భంగా అశ్వరావుపేట శాసనస భ్యులుజారే ఆదినారాయణ పిలు పు మేరకు సోమవారం దమ్మపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగుల కు, గర్భిణీ స్త్రీలకు పండ్లు,ను సేవా రత్న అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమ నాయ కులు, మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వేంకటేశ్వరరావు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మం డల నాయకులు కాక రమేష్ తం గెల్ల విశ్వనాథం తామ ఆదినారా యణ కొనకళ్ళ భద్రరావు సోయం వెంకటేశ్వర్లు కుర్శం వెంకటేష్ డాక్ట రు హాస్పిటల్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటకి నూతన ఎంఆర్వో



**తొలి సమయం మంగపేట అక్టోబర్ 28**

ములుగు జిల్లా మంగపేట మండలం నూతన తహశీల్దార్ గా తోట రవీందర్ ఈ రోజు బాధ్యతలు చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది సన్మానించి స్వాగతం పలకడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పించిన తహసిల్దార్



**తొలి సమయం మంగపేట, అక్టోబర్ 28**

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈరోజు నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం తహసిల్దార్ తోట రవీందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం చివరి తేదీ అయిన నవంబర్ ఆరు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు దరఖాస్తు పై కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు మండల విద్యాధికారి మేనక ఉపాధ్యాయులు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం

**దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి**



**న్యూఢిల్లీ,అక్టోబర్28:** దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

# డిజిటల్ అరెస్టులు ..పారాహుషార్..!

**తొలి సమయం హైదరాబాద్,**

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్‌ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు ఆనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదిరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి.

# తెలంగాణలో రాజకీయ కలకలం

**- ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు - జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ**

**తొలి సమయం హైదరాబాద్,అక్టోబర్28:** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్తాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇల్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళానికే

**- షర్మిలకు ఇచ్చిన 200కోట్లపై ఇడి ఎందుకు స్పందించదు**

**- 11 ఏళ్లుగా ఆర్థిక నేరస్థుడు బెయిల్‌పై ఉండడమేమిటి - మాజీమంత్రి, టిడిపి నేత యనమల సూటి ప్రశ్న**



**అమరావతి,అక్టోబర్28:** తల్లి, చెల్లిపై కేసులేయడంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పాతాళంలో కూరుకు పోయారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని పేర్కొన్నారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారన్నారు. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు ఆయనకు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.200 కోట్లు ఇచ్చానని పేర్కొన్నా.. ఐటీ, ఈడీ ఎందుకు స్పందించట్లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. ..ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటి? ఇప్పటికే అనేక మంది వైకాపాను వీడుతున్నారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటి కలే. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని యనమల రామకృష్ణుడు అన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదమన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101